## 4. మోసమును త్యజించుట :

*తండ్రీ నీవు సత్య దేవుడైనందుకు, గాఢాంధకారములో నీ వెలుగును ప్రకాశింపచేస్తునందుకు నీకు వందనములు. ఈ దినమునుండి చీకటిలో జీవించక వెలుగులో జీవించుటకు తీర్మానించుకొనుచున్నాను.*

*నేను పలికిన అబద్దపు మాటలన్నిటిని క్షమింపుము. నాకు అనుకూలముగా తేలికగా ఉన్న మార్గములనే ఎన్నుకున్నాను గాని, సరియైన మార్గమును ఎన్నుకోలేదు. అపవిత్రమైన నా పెదవులను పవిత్రపరచుము. సత్యమందు ఆనందించే హృదయమును నాకు దయచేయుము. నా నోటి ద్వారా సత్యమును ఇతరులకు ప్రకటించేలాగా చేయుము.*

*సత్యమందు ఆదరణ పొందుటకు అబద్దములను తిరస్కరించుటకు ధైర్యము దయచేయుము.*

*ఈ రోజునుండి ప్రతిరోజు నా జీవితములో ఉపయోగించవలసిన అబద్దములను వ్యతిరేకిస్తూ విడిచిపెట్టుచున్నాను.*

*అబద్దములు చెప్పచు, నీతిమంతులమని సరిపెట్టుకొనే ఇస్లాం బోధనలను తిరస్కరించుచున్నాను. తఖియాను కూడా విసర్జించుచున్నాను. అబద్దములనుండి, మోసములన్నింటినుండి విడుదల పొందుటకు తీర్మానించుకున్నాను. సత్యములో జీవించుటకు తీర్మానము చేసుకొనుచున్నాను. యేసుక్రీస్తే మార్గమును, సత్యమును మరియు జీవమునై యున్నాడని ప్రకటించుచున్నాను. ఆయన సత్యములో జీవించుటకు తీర్మానము చేసుకొని యున్నాను.*

*నీ సత్యము నన్ను విడుదల చేసింది మరియు దానిలోనే నాకు భద్రత కలిగినది.*

*పరలోకపు తండ్రి నీ సత్యమనే వెలుగులో నేను ఎట్లు నడుచుకోవాలో చూపించుము. నీ సత్యము ఆధారంగా నేను ఎలా మాట్లాడాలి, ఎలా నడుచుకోవాలో నాకు తెలుపుము.*